క్లుప్తంగా

వృద్ధుల యోగ క్షేమాలపై ఆరా



వృద్ధులతో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజేశ్వరి

ఏలూరు (టూటౌన్) : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి గురువారం స్థానిక ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అందిస్తోన్న భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. వృద్ధులకు న్యాయ సాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లేదా యాజమాన్యం ద్వారా తమను సంప్రదించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు, ప్యానల్ లాయర్‌లు పాల్గొన్నారు.

నగర కమిషనర్‌ను కలిసిన స్వచ్ఛంద సంస్థలు

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వెంకటకృష్ణను పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరిలో నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు, యాపిల్ సంస్థ అధినేత జాగర్లమూడి శివకృష్ణ, మేడిశెట్టి గిరిబాబు, దొలూరి ఏసురత్నం, భూతపి అప్పారావు తదితరులు ఉన్నారు. ఏలూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటానికి, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను వినియోగించుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

అలరించిన తోలుబొమ్మలాట



తోలుబొమ్మలాటలోని ఒక సన్నివేశం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): శ్రీరామకోటి మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రదర్శించిన తోలుబొమ్మలాట భక్తులను విశేషంగా అలరించింది. ఉదయం ప్రత్యేక పూజలు, స్వామి వారి నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన ఆచార్య రంగా ప్రసాద్ ధర్మమే దైవం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం ఇచ్చారు. రాత్రి 7 గంటలకు రామాయణ మహాకావ్యాన్ని తోలుబొమ్మలాట ద్వారా అత్యద్భుతంగా ప్రదర్శించారు.

ముస్తాబైన బలివే శైవక్షేత్రం



విద్యుత్ అలంకరణలో శోభాయమానంగా మారిన ఆలయ ప్రాంగణం



బుల్లెట్‌ట్రైన్, రంగుల రాట్నాలతో సందడిగా మారిన ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో బలివే గంగా పార్వతి రామలింగేశ్వరస్వామి

పెదవేగి : బలివే శైవక్షేత్రం శివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. విద్యుత్ అలంకరణల నడుమ శైవక్షేత్రాన్ని శోభాయామానంగా తీర్దిదిద్దారు. మూడురోజులపాటు ఇక్కడ నిర్వహించనున్న ఉత్సవాలకు సుమారు నాలుగు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. దీంతో ఉత్సవాలకు నిర్వహణకు ప్రజాప్రతినిధులు, దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బలివే సోమద్రి నది తీర వాసి గంగా పార్వతీ రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆఘ్నేయక శర్మ పొన్నూరి మల్లికార్జునరావు తెలిపారు. పెదవేగి మండలం విజయరాయి శివారు బలివే తిరునాళ్ల ప్రారంభం సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వామివారి దివ్యదర్శనానికి, తిరునాళ్లకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రజాప్రతినిధులు, దేవస్థాన అధికారులు పూర్తి చేశారని చెప్పారు. ఇక్కడ జరగనున్న తిరునాళ్లలో భక్తులను అలరించేందుకు బుల్లెట్ ట్రైన్, రంగుల రాట్నం తదితర వాటిని ఏర్పాటు చేశారు.

కోటేశ్వరదుర్గాపురంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ఎన్టీఆర్ కాలనీ వద్ద ఏర్పాటుచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

ఏలూరు రూరల్: ఏలూరు మండలం కోటేశ్వర దుర్గాపురం ఎన్టీఆర్ కాలనీలో కొత్త ట్రాన్సఫార్మర్ ఏర్పాటు చేశారు. రెండురోజుల క్రితం చేపట్టిన పనులు గురువారం పూర్తి చేశారు. ఈ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ మాట్లాడుతూ విద్యుత్ హెచ్చుతగ్గుల కారణంగా కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఫలితంగా ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కృషితో ఇప్పటికే గ్రామంలో సీసీరోడ్లు నిర్మించినట్టు చెప్పారు. ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు సహకారంతో గ్రావెల్ రోడ్లు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం



విజయరాయిలో మాట్లాడుతున్న నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్

పెదవేగి : మహాశివరాత్రి పర్వదినం రోజున విజయరాయిలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఎంపీడీవో జి.రాజ్‌మనోజ్ అధ్యక్షతన విజయరాయి సొసైటీలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బలివే వెళ్లేందుకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా భక్తులు అందరూ ప్రశాంత వాతావరణంలో స్వామి దర్శనం చేసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపీడీవో రాజ్‌మనోజ్ మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని, వైద్య ఆరోగ్య సిబ్బందిచే వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మంచి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో పెదవేగి సీఐ ఎస్.దుర్గాప్రసాద్, ఎస్సై ఎం.లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య, సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వేదకుమారికి సత్కారం



వేదకుమారిని సత్కరిస్తున్న గంటా ప్రసాదరావు

దెందులూరు : విజయవాడ శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా పదవీ పొందిన వేదకుమారి అభినందనీయురాలని నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంటా ప్రసాదరావు అన్నారు. గురువారం దెందులూరులో ఆమె నివాసంలో వేదకుమారి, కృష్ణ దంపతులను సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందచేశారు. ఏలూరు జిల్లాలో దెందులూరు నియోజకవర్గంలో రెండు కీలక పదవులను ఇద్దరు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పదవులు ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, ఎంపీటీసీలు తాళ్లూరి నాగరాజు, పులిపాటి ఆనంద్, తోట విజయకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, పార్టీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, నాయకులు పులిపాటి శ్యామలాదేవి, వన్నెకూటి సుందరం ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘ నేతలు



ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న యాదవ సంఘ నేతలు

దెందులూరు : ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన ముస్సే శ్రీను, యాదవ సంఘ నేతలు గురువారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ముస్సే శ్రీనును అభినందించారు. తనకు పదవీ కల్పించినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని ముస్సే శ్రీను తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి యాదవ సామాజిక వర్గం తరపున తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మాజీ మంత్రి మరడాని రంగారావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గంటాప్రసాదరావు చెప్పారు. హస్తకళల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.సూర్యనారాయణ, భోగాపురం సర్పంచ్ దిమ్మిటి రమేష్, యాదవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ పరిశీలన



మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించిన అధికారులు

ఏలూరు రూరల్ : ఎమ్మెల్సీ డివిజన్ స్థాయి ఎన్నికల బూత్ ఏర్పాటు నిమిత్తం ఆర్డీఓ పెంచల కిషోర్, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్ ఏలూరు మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. మండల పరిషత్ సమావేశ మందిరాన్ని పరిశీలించారు. పోలింగ్ బూత్ మార్గాలను సూచిస్తూ ప్లాన్ సిద్ధం చేయాలని ఎంపీడీఓ బి.ప్రణవిని ఆదేశించారు.

త్వరలో సర్వసభ్య సమావేశం

పెదవేగి : పెదవేగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవచ్చని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మధ్యాహ్నం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేశారు. ఈ మేరకు సమాచారం సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఎంపీడీఓ కార్యాలయం నుంచి అందజేశారు. పెదవేగి మండల పరిషత్ సమావేశం త్వరలో నిర్వహిస్తామని ఎంపీడీఓ రాజ్ మనోజ్ తెలిపారు.

మానవ అక్రమ రవాణాను అరికడదాం



మానవ అక్రమ రవాణాపై మాట్లాడుతున్న ప్రజ్వల సంస్థ ప్రతినిధి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ (హైదరాబాద్) రాష్ట్ర సమన్వయకర్తలు కె.బలరామ కృష్ణ, వై.చంద్రయ్య తెలిపారు. మానవ అక్రమ రవాణా అంశంపై స్థానిక కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాల, బాల గంగాధర్ తిలక్ ఓరియంటల్ హైస్కూల్‌లో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ, సినిమాలు, మోడలింగ్‌లో అవకాశాలు, వివాహం, విద్యాపరమైన అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు వంటి కారణాలను చూపి యువతులను వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకి గురి చేస్తున్నారని వివరించారు. ఇంటర్నెట్, సైబర్ ట్రాఫికింగ్ ద్వారా యువతుల రహస్య వివరాలు సేకరించి లోబరుచుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకి సంబంధించిన నిజమైన బాధితుల కథనాల డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కస్తూర్బా, బీజీటీఓ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు జి.సునీత, షఫ్రక్ ప్రజ్వల, స్వచ్ఛందస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పరిషత్ సభ్యుడిగా నర్సింహారావు



ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యుడిగా ఏలూరు నగరానికి చెందిన వై.నర్సింహారావును ప్రభుత్వం నియమించింది. 37 ఏళ్లకు పైగా రాష్ట్రంలోని నాలుగు జిల్లా గ్రంథాలయ సంస్థల్లో ఉద్యోగిగా పని చేసిన నర్సింహారావు 2003వ సంవత్సరంలో పదవీ విరమణ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థల్లోని పలువురు ఉద్యోగులకు శిక్షణ కూడా ఇచ్చారు. సర్వీసు విషయాలకు సంబంధించి హ్యాండ్ బుక్ తయారు చేసి ఉద్యోగులకు అందించారు. రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పాలనా వ్యవహారాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాల సంస్థల ఆఫీసు మాన్యువల్‌ను 2004లో తయారు చేసి రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు, జిల్లా గ్రంథాలయ సంస్థల కార్యాలయాలకు అందించారు. ఆయన సేవలను గుర్తించిన దివంగ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2005 నుంచి 2013వ సంవత్సరం వరకు పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకవర్గ సభ్యుడిగా నియమించింది. నర్సింహారావుకు పెద్దాపురం గ్రేడ్1 లైబ్రేరియన్ పాలంకి నాగరాజు, గ్రంథపాలకులు శుభాకాంక్షలు తెలిపారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు



హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు

ఏలూరు టౌన్: వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్సై బి.శ్రీనివాసరావు అన్నారు. ఏలూరు ఇన్‌చార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సైలు శ్రీనివాసరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన యజమానుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాసరావు సూచించారు. ప్రమాదం జరిగితే హెల్మెట్ ప్రాణానికి రక్షగా నిలుస్తుందని భరోసా కల్పించారు. అత్యంత వేగంగా ప్రయాణించ వద్దని సూచించారు. జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాలతో తొలుత స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని, అనంతరం జరిమానా విధిస్తామని చెప్పారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	14	చిక్కుడు కాయలు	24
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	54
వంకాయలు (తెలుపు)	22	ములక్కాడలు	12
బెండకాయలు	44	కంద	44
పచ్చిమిర్చి	20	బీట్‌రూట్	26
కాకర కాయలు	26-32	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	74
బీరకాయలు (పందిరి)	50	అల్లం	70
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	24	పాలకూర	10
దొండకాయలు	28	చుక్కకూర	08
బంగాళదుంపలు	20	తోటకూర	08
ఉల్లిపాయలు	20	గోంగూర	08
గోరుచిక్కుడు	40	పుదీనా	05
దోసకాయలు	36	బఠాణి	--
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	54
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	28

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	34
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	21
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	34
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	29
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	33
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు - తిరుపతి	16.00	4830	27

డీఈఓను కలిసిన నాయకులు




డీఈఓను సన్మానిస్తున్న నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్‌ను డెమొక్రటిక్ పీఆర్‌టీయూ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయుల సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓను దుశ్శాలువాతో సత్కరించారు. సంఘం డైరీని బహూకరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుమర్తి వెంకటేశ్వర రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.గంగాధర రావు, జి.ఉదయ భాస్కర రావు, నాయకులు సీహెచ్ పెద్దిరాజు, ఎం.రాంబాబు, ఆర్ వెంకటేశ్వరరావు, టి.శివ నాగులు, డి.చంద్రశేఖర్, ఆర్ నాగేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజనుల అభివృద్ధికి ఎయిమ్ కృషి

దెందులూరు : ప్రతి గ్రామంలో దళితులు, గిరిజనుల అభివృద్ధికి, జీవన విధానం మారడానికి అంబేడ్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డీజీపీ పీవీ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు ఎయిమ్ స్పెషల్ టీం స్టేట్ కోఆర్డినేటర్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు పోడేటి రాంబాబు అన్నారు. గురువారం ఉభయగోదావరి జిల్లాలో పర్యటనలో భాగంగా పోతునూరులో ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో నూరు శాతం అభివృద్ధి చెందాలన్నది ఎయిమ్ తొలి లక్ష్యమన్నారు. ఈ దిశగా అన్ని గ్రామ శివారు ప్రాంతాల్లోని దళిత, గిరిజనవాడల్లో అవగాహన సభలు, సమావేశాలు, ముఖాముఖి కార్యక్రమాలు అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నామన్నారు. దళితులంతా ఐకమత్యంగా ఉండి అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారం పొందాలని రాంబాబు అన్నారు.

రహదారి నాణ్యతను పరిశీలించిన ఎస్ఈ



రహదారి నాణ్యతను పరిశీలిస్తున్న పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రభాస్కరరెడ్డి

పెదపాడు : మండలంలోని కలపర్రు – కొక్కిరపాడు రహదారి పనులను పంచాయతీ రాజ్ ఎస్ఈ జీ చంద్రభాస్కర్‌రెడ్డి తనిఖీ చేశారు. రహదారి నిర్మాణంలో నాణ్యతను పరిశీలించారు. జీఎస్‌బీ నాణ్యత ప్రమాణాలకు మించి ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రహదారి పనులు ముమ్మరం చేయాలని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. నిర్మాణ జాప్యానికిగల కారణాన్ని రహదారి నిర్మాణ సంస్థను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు వేసి పనులు చేయకుంటే ఎలా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలోని వివిధ రహదారులు నిర్మాణం ప్రారంభించాలని లేకుంటే టెండర్లు రద్దు చేసి డిఫాల్టరుగా కంపెనీని ప్రకటిస్తామని చెప్పారు. ఆయన వెంట డివిజనల్ ఇంజినీర్ జె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జలకళ బోరు నిర్మాణానికి శంకుస్థాపన

దెందులూరు : వైఎస్సార్ జలకళ పథకం పేద రైతులకు వరమని, రైతుల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అందిస్తున్న సేవలు అభినందనీయమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. గురువారం సానిగూడెం గ్రామంలో యడ్ల వెంకటరత్నం పొలంలో వైఎస్సార్ జలకళ పథకంలో నూతనంగా మంజూరైన బోరు నిర్మాణ పనులను నాని ప్రారంభించారు.